తీన్మార్
తెలుగు దినపత్రిక

## అరచేతిని అడ్డుపెట్టి చైనా పురోగమనాన్ని అడ్డుకోగలరా ?

అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతిని ఆపగలమని అనుకొనే వారు బుర్ర తక్కువ కాదు... అసలు బుర్ర లేని వారు. నా కోడి కూయక పోతే ఎలా తెల్లవారుతుందో చూస్తా అన్నాడట వెనుకటికె వడో. ఇప్పుడు సరిగ్గా అమెరికా కూడా ఇదే స్థితిలో ఉంది. జపాన్ మీద అణుబాంబును వేసి తనకు లొంగకపోతే మీకూ ఇదే గతి అని బెదిరించిన అమెరికాకు మా దగ్గర కూడా ఉంది చూడమంటూ నా లుగేళ్లలోనే చూపిన సోవియట్ నేత స్టాలిన్ సంగతి తెలిసిందే. ఇప్పుడు టెక్నాలజీ యుద్ధం నడుస్తోంది. మేము, మా మిత్ర దేశాలు మీకు అవసరమైన చిప్స్‌ను అందించకపోతే మీరెలా ముందుకు పోతారో చూస్తాం అని అమెరికన్లు విసిరిన సవాలును తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడుంటాడన్నట్లుగా చైనా స్వీకరించింది. శాస్త్ర–సాంకేతిక రంగాల్లో స్వావలంబన సాధించేందుకు కావలసిన చర్యలన్నింటినీ చేపట్టాలని చైనా అధినేత సీ జిన్‌పింగ్ ఒక ఉన్నత స్థాయి సమావేశంలో కర్తవ్య నిర్దేశం చేశారు. జనవరి 31న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో దీని గురించి చర్చించారు. నెల రోజులు కూడా గడవక ముందే ఫిబ్రవరి 21న పొలిట్ బ్యూరో పూర్తిగా ఈ అంశం గురించే చర్చించి అమెరికా విసిరిన సవాలును అధిగమించేందుకు దిశానిర్దేశం చేసిందంటే దానికి ఉన్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు.అమెరికా ఎంతకు తెగించిందంటే ఒకవేళ చైనా గనుక తైవాన్ విలీనాన్ని బలవంతంగా అమలు చేస్తే అక్కడ ఉన్న చిప్స్ ఫ్యాక్టరీలన్నింటినీ పేల్చివేస్తామని హూంకరించింది. ప్రస్తుతం అధునాతన మైక్రో చిప్స్ తయారీలో చైనా లోని కంపెనీలు తిరుగులేని ఆధిక్యతలో ఉన్నాయి. దేశీయంగా చైనాలో పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నప్పటికీ చిప్స్ రూపకల్పన ఒక ఎత్తైతే వాటి తయారీకి అవసరమైన ఆధునిక యంత్ర పరికరాల తయారీ, పరిజ్ఞానంలో పశ్చిమ దేశాలు, జపాన్‌దే పైచేయి. తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికాల నుంచి ఎక్కువ భాగం చైనా దిగుమతి చేసుకుంటున్నది. ఇదే సరఫరా గొలుసు కొనసాగితే త్వరలోనే చైనా ఆర్థికంగా అగ్రగామిగా, మిలిటరీ రీత్యా మరింత పటిష్టంగా మారితే తన స్థానానికి ఎసరు వస్తుందని అమెరికా ఆం దోళన చెందుతోంది. 2018లో డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య పోరు పేరుతో సాగించిన ప్రచ్ఛన్న యుద్ధంలో శాస్త్ర–సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, చైనాకు అవసరమైన విడి భాగాల ఎగుమతులను అడ్డుకోవటం కూడా ఒకటి. జో బైడెన్ ఏలుబడిలో అది మరొక రూపం తీసుకుంది. తమతో పాటు ఏ దేశం కూడా చిప్స్ సాంకేతిక పరిజ్ఞానం, వాటి ఎగుమతి, తయారు చేసే యంత్రాలను చైనాకు ఇవ్వకూడదని ఇతర దేశాల మీద అమెరికా ఒత్తిడి తెస్తోంది. అలా చేస్తే విస్తారమైన చైనా మార్కెట్‌ను కోల్పోతే తమ కార్పొరేట్ల ప్రయో జనాలకు దెబ్బ అని ఒక వైపు చెబుతూనే సదరు దేశాలు అమెరికా ఒత్తిడికి లొంగుతున్నాయి. ఏడాది క్రితం బ్రిటన్ లోని అతి పెద్ద చిప్స్ తయారీ కంపెనీ న్యూపోర్ట్ వాఫర్‌లో 86 శాతం వాటా లను చైనా సంస్థ వింగ్‌టెక్‌కు విక్రయించేందుకు ఒప్పందం కుదిరింది. రెండుసార్లు భద్రతాపరమైన అంశాలపై సమీక్ష తరువాతే ఇదంతా జరిగింది. అలాంటి ఈ ఒప్పందం తమ దేశ భద్రతకు ముప్పు అంటూ బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇటీవల దాన్ని రద్దు చేశాడు.ఇలాంటి పరిస్థితి ఏదో ఒక నాడు ఎదురు కానుందనే ముందు చూపుతో చైనా ఇటీవలి కాలంలో శాస్త్ర–పరిశోధనా రంగంలో పెద్ద మొత్తం ఖర్చు చేస్తున్నది. స్టాటిస్టా వెల్లడించిన సమాచారం ప్రకారం 2022లో అమెరికా 679 బిలియన్ డాలర్లు కేటాయిస్తే చైనా 551, జపాన్ 182 బిలియన్ డాలర్లు కాగా ఏడవ స్థానంలో ఉన్న మన దేశం 65 బిలియన్ డాలర్లని పేర్కొన్నది. ఈ లెక్కన త్వరలో అమెరికాను వెనక్కు నెట్టేసి చైనా ముందుకు పోనుంది. పిండి కొద్దీ రొట్టె అన్నట్లు ఖర్చును బట్టే ఫలితాలు కూడా ఉంటాయి. మన పరిశోధనలు మాత్రం ఆవు పేడ, మూత్రంలో బంగారాన్ని కనుగొనటం చుట్టూ తిరుగుతున్నాయి. శాస్త్ర–సాంకే తిక రంగాల్లో స్వావలంబన సాధించేందుకు కావలసిన చర్యలన్నింటినీ చేపట్టాలని చైనా అధినేత సీ జిన్‌పింగ్ ఒక ఉన్నత స్థాయి సమావేశంలో కర్తవ్య నిర్దేశం చేశారు. జనవరి 31న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో దీని గురించి చర్చించారు. నెల రోజులు కూడా గడవక ముందే ఫిబ్రవరి 21న పొలిట్ బ్యూరో పూర్తిగా ఈ అంశం గురించే చర్చించి అమెరికా విసిరిన సవాలును అధిగమించేందుకు దిశానిర్దేశం చేసిందంటే దానికి ఉన్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు.అమెరికా ఎంతకు తెగించిందంటే ఒకవేళ చైనా గనుక తైవాన్ విలీనాన్ని బలవంతంగా అమలు చేస్తే అక్కడ ఉన్న చిప్స్ ఫ్యాక్టరీలన్నింటినీ పేల్చివేస్తామని హూంకరించింది. ప్రస్తుతం అధునాతన మైక్రో చిప్స్ తయారీలో చైనా లోని కంపెనీలు తిరుగులేని ఆధిక్యతలో ఉన్నాయి. దేశీయంగా చైనాలో పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నప్పటికీ చిప్స్ రూపకల్పన ఒక ఎత్తైతే వాటి తయారీకి అవసరమైన ఆధునిక యంత్ర పరికరాల తయారీ, పరిజ్ఞానంలో పశ్చిమ దేశాలు, జపాన్‌దే పైచేయి. తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికాల నుంచి ఎక్కువ భాగం చైనా దిగుమతి చేసుకుంటున్నది. ఇదే సరఫరా గొలుసు కొనసాగితే త్వరలోనే చైనా ఆర్థికంగా అగ్రగామిగా, మిలిటరీ రీత్యా మరింత పటిష్టంగా మారితే తన స్థానానికి ఎసరు వస్తుందని అమెరికా ఆందోళన చెందుతోంది. 2012లో చైనాలో 49 వేల హైటెక్ కంపెనీలు ఉంటే 2021 నాటికి మూడు లక్షల 30 వేలకు పెరిగాయి. ప్రపంచంలో పరిశోధనకు పెద్ద మొత్తాలలో ఖర్చు చేస్తున్న అగ్రశ్రేణి రెండున్నరవేల కంపెనీలలో చైనావి 680 ఉన్నాయి. కరోనా, అమెరికా వాణిజ్య పోరు వల్ల చైనా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నది. రానున్న మూడు దశాబ్దాల్లో కొన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ అధునిక దేశంగా మారనున్నదని చైనా డైలీ పేర్కొన్నది. ఇప్పటి వరకు ప్రపంచ వినియోగదారులకు సరుకులు అందించిన దేశంగా ఉన్నది కాస్తా అదే ఒక ప్రధాన వినియోగదారుగా మారనున్నది. అందుకు అవసరమైన వస్తూత్పత్తికి పథకాలు వేస్తున్నది. కమ్యూనిస్టు చైనాకు ఇబ్బందులు, సవాళ్లు, వాటిని అధిగమించటం కొత్తేమీ కాదు. సాంకేతిక పరిజ్ఞానాన్నే కాదు, పెట్టుబడులను కూడా రాకుండా అడ్డుకున్న పశ్చిమ దేశాల కుట్రలను ఎదిరించి తాను ఎంచుకున్న మార్గంలో పురోగమించటంలో మరొక దేశానికి పోటీ కాదు, పోటీ లేదు. అణుబాంబు రూపొందించింది.

# కాంగ్రెస్ గ్యారెంటీ హామీలపై ప్రచారం

- జెండాను ఆవిష్కరించిన పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ - గడపగడపకు ప్రచారం






పాలేరు,సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఆదివారం హైద్రాబాద్ తుక్కుగూడ లో జరిగిన విజయ సభలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ఏఐసీసీ, పిసిసి అదేశాలతో గడపగడపకు ప్రచారాన్ని నియోజకవర్గం నాయకులు చేపట్టారు. కూసుమంచి మండలం మల్లాయిగూడెం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి సభ అధ్యక్షుడు మట్టే గురవయ్య, జిల్లా డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, యువజన నాయకుడు రాంరెడ్డి శ్రీచరణ్ రెడ్డి, అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, కొరివి వెంకటరత్నం, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు బొందు బొందయ్య పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ సోనియా గాంధి చేతుల మీదుగా విజయభేరి బహిరంగ సభలో విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులను ప్రారంభించిన, మహిళకు గ్యారంటీ కార్డులు వారి వివరాలు స్వయంగా నింపి పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది. గతంలో ఉచిత విద్యుత్ ఇచ్చినట్లే అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లోనే ఈ 6గ్యారంటీ లు అమలు చేస్తాం అనిఈ గ్యారంటీ కార్డులు ఇస్తున్నాం. మహా లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు రూ.2500/- వందల రూపాయలు వారి అకౌంట్ లో వేస్తాం పించన్ కు ఇది సబందంలేదు 500 వందలకు గ్యాస్ సిలిండర్ ఇస్తాం. రాష్ట్రం లో ఎక్కడకు తిరిగిన బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాము అన్నారు. రైతు భరోసా ద్వారా ఎకరాకు 15 వేల రూపాయలు ప్రతి రైతుకు ఇస్తాం.కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తింప చేస్తాము. వరి పంటను మద్దతు ధర కొనుగోలు చేయడంతో పాటుఅదనంగా క్వింటాకు బోనస్ గా రూ.500/- రూపాయిలు రైతులకు చెల్లిస్తాము. కూలీలకు ఏడాదికి ఒకరికి 12 వేల రూపాయలు వారి అకౌంట్ లో వేస్తాం.గృహజ్యోతి పథకం తీసుకొచ్చి 200 యూనిట్లు వరకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం.ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇండ్లస్థలాలు, ఇండ్ల నిర్మాణానికి 5లక్షల రూపాయిలు ఇస్తాం. యువ తకు 5లక్షల వరకు గ్యారంటీ కార్డ్ఇస్తాం.

మీ చదువుల కోసం వాడుకొడానికి ఉపయోగించుకోవచ్చు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ హామీలు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన మొదటి 100 రోజుల్లో అమలు చేస్తాం. ఇవ్వన్నీ కూడా కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ సోనియా గాంధీ ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలందరికీ ఏం చేయబోతున్నామో గ్యారెంటీ కార్డు రూపొందించారు. హైదరాబాద్‌లో జరిగిన సభలో ఆరు విషయాలు సోనియా గాంధీ వివరించారు.

కాంగ్రెస్ అభిమానులు అందరూ గ్యారెంటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలి. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు మొక్క శేకర్ గౌడ్,తిరుమలాయపాలెం జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, పల్లెబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా పరిటాల రవి ఎన్నిక

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్
- రామన్నపేట లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం
- విజయవంతం చేయాలని పరిటాల రవి పిలుపు



భువనగిరి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులుగా కప్పల రవి అలియాస్ పరిటాల రవిని ఎంపిక చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ అధ్వర్యంలో నిర్మితమౌతున్న వివిధ జిల్లాల కమిటీల నిర్మాణంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా పరిటాల రవి నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారని, బుదవారం రోజు రామన్నపేట పరిటాల ఎస్టేట్ లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు చేతుల మీదుగా నియామకం పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. బుదవారం జరిగే సమావేశానికి జిల్లా అన్ని మండలాల,



అన్నిగ్రామాల నుంచిగౌడ బాందవులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, నా నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విరగోని పెంటయ్య గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గనగాని(కలర్) సత్యనారాయణ గౌడ్,రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్యగౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగొని బుచ్చయ్య గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పరుషరాం గౌడ్, బుర్ర పరుశరాంగౌడ్, మంద వెంకన్న గౌడ్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు శివకుమార్ గౌడ్,విరమల్ల పరుశరాంగౌడ్,శ్రీను, కల్లూరు మహేష్ గౌడ్, తండు వెంకన్న గౌడ్, బాలగొని బాల నర్సింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలి

- కేంద్రప్రభుత్వం బిల్లును ఆమోదించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి - అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని మరికుంట ధర్నా చౌక్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా ఓ కన్వీనర్ చెన్నకేశవులు ఆధ్వర్యంలో జిల్లా శాఖ తరపున రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు అఖిలపక్ష ఐక్యవేదిక సంఘీబావం తెలిపారు. ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ,గత కొన్నేళ్లుగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ఎస్సీలు రిజర్వేషన్లపై పోరాడుతున్నారు. అన్ని పార్టీలు మద్దతు ఇస్తామంటున్నారు కానీ ఇప్పటివరకు ఎవరు పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టకుండా వారిని మోసం చేస్తున్నారు కాబట్టి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు బిల్లుకు మద్దతు తెలిపే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అలాగే కేంద్రంలోఉన్న బిజెపి ప్రభుత్వం ఇంతకు ముందు చెప్పినట్లుగా ఎస్సీల రిజర్వేషన్ కు కట్టుబడి ఉండాలని ఈనెల 18 నుండి 22 వరకు జైజరిగే పార్లమెంట్ సమావేశాలలో బిల్లును పెట్టి ఆమోదించాలని, లేనిచో వచ్చే ఎలక్షన్లలో ప్రజలు బిజెపికి తగిన బుద్ధి చెప్తారని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చెన్నకేశవులు అధ్యక్షతన



జరిగిన కార్యక్రమంలో వీరపాగ గోవిందు, మంద రాముల, దేవన్న, వంగలి నాగరాజు, పరశురాముడు, మల్లెపు రాజు పాల్గొన్నారు. వారికి పూలమాలలు వేసి మద్దతు తెలియజేశారు. ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్‌తో పాటు, తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ షఫీ, సమాజ్ వాద్ పార్టీ జిల్లా అధ్యక్షులు జానంపేట రాములు,సిపిఐ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉమ్మల రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బారసాల కార్యక్రమానికి బి ఎన్ ఆర్ ట్రస్ట్ చేయూత




యాచారం, సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి ఈశ్వరయ్య–భారతమ్మ మనవడి బారసాల కార్యక్రమానికి బిఎన్‌ఆర్ ట్రస్ట్ అధినేత శేఖర్ రెడ్డి ఖర్చుల నిమిత్తం కొరకు ఆర్థికంగా రూ.10,000/- రూపాయలు అందజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖఅధ్యక్షులు పంది సుధాకర్, గ్రామ కరొబార్ నూకం మహేందర్, గ్రామస్థులు పేరుమండ్ల ఈశ్వరయ్య, పంది మహేష్, ములి విష్ణు, పంది సురేష్, వంశీ, అమరేందర్, కందుకూరి రవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్‌లో ఘనంగా చవితి వేడుకలు



మక్తల్,సెప్టెంబరు 18(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా, మక్తల్ నియోజకవర్గం, మక్తల్ మునిసిపాలిటీ నందు వినాయక చవితి వేడుకలుమక్తల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ ఆచార ప్రకారము స్థానిక పడమటి ఆంజనేయస్వామి మందిరం నుంచి బయలుదేరి విశ్వకర్మల గృహము చేరుకొని వారి గృహం నుండి చిన్న విగ్రహాలను ఆయా మండపాలకు మేల తాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం ఏ వీధిలో ఆ వీధి వారు విగ్రేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇట్టి కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి ఎక్స్ ఎంపిటిసి, వాకిటి శ్రీహరి, నరసింహ గౌడ్, తాయప్ప శేఖర్ గౌడ్, కర్ని స్వామి, రవి, చంద్రకాంత్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఆశి రెడ్డి, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, భజన పరులు, మండపాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న కొత్త సూగూరు గ్రామ యువకులు



పెబ్బేరు,సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): పెబ్బేరుమండలం, కొత్త సూగూరు గ్రామంలో పర్యావరణ పరిరక్షణ లో బాగంగా గ్రామం సర్పంచ్ జూదం వెంకటేష్ గ్రామంలో యువతను అందరినీ ఒప్పించి (ఎకో ఫ్రెండ్లీ) మట్టి గణేష్ లను స్వంత ఖర్చులతో ఇప్పించారు.

అనంతరం గ్రామ యువకులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ యువకులు తిరుమలేష్, స్వామి, కురుమన్న, హరికుమర్, నీఖిల్, రాజశేఖర్, గణేష్, రమేష్, భాస్కర్, డాకేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలు

- ప్రారంభించేందుకు వచ్చిన

జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బివి శ్రీనివాస్




వనపర్తి టౌన్, సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ ఆదివారం తుక్కుగూడలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలో ప్రకటించిన ఆరు ప్రభుత్వ పథకాలను

**1).గృహజ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్.**
**2).చేయూత 4000 వేల నెలవారి పించన్,**
**పదిలక్షలు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా.**
**3). రైతు బరోసా కౌలు రైతులకు 15వేలు ,**
**వ్యవసాయ కూలీలకు 12వేలు,**
**వరి పంటకు బోనస్ 500 .**
**4).మహాలక్ష్మి మహిళలకు ప్రతినెలా 2500.**
**5).500 గ్యాస్ సిలిండర్.**
**6).మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం** పథకాలను ప్రారంభం చేసేందుకు వచ్చిన జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సి డబ్ల్యుసి సభ్యులు బివి శ్రీనివాస్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి,వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మేఘ రెడ్డి, ఘనంగా స్వాగతం పలికారు. మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి వచ్చిన ఆయనను జాతీయ రహదారి పెద్దమందడి మండలం బుర్రవాగు స్టేజి వద్ద ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీగా మోజర్ల, అల్వాల, చిన్నమందడి మీదుగా ముందరి తండాకు చేరుకున్నారు. గ్రామంలో పర్యటించి అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడిన ఆయన అనంతరం గిరిజన మహిళలతో పాటు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూలోకానికి విచ్చేసి ముస్తాబైన గణనాధులు.

### వడ్డెర సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలోని పూజలు



వనపర్తి టౌన్,సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలోని చాలా చోట్లగణనాధుల మండపాలు ఏర్పాటు అయ్యాయి, నవరాత్రుల్ల పూజలు అందుకుంటున్నాయి. గణేష్ మండపాల లోని ఈ తొమ్మిది రోజుల పండుగ చాలా కనువిందులుగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమనికి మున్సిపాలిటీ స్థానిక వాడు కౌన్సిలర్ గోపి బాబు మరియు వడ్డెర కమిటీ సభ్యులు రవికుమార్, రవి, జానకి రాము, వెంకటేష్, ఏళ్లస్వామి, లక్ష్మీ, రాజు, మహేష్ మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ యువసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా భక్తిశ్రద్ధలతో జీవించాలి

రామన్నపేట, సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామంలోఎర్రగడ్డ యువసేన ఆధ్వర్యంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ రోజు విగ్రదాతగా పిట్టా పురుషోత్తం రెడ్డి తో ప్రత్యేకమైన మొదటి పూజలు నిర్వహించి, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా భక్తిశ్రద్ధలతో కలిసిమెలిసి జీవించాలి.%చీ%ఈ పూజ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, పురోహితులు కార్తీక్ శర్మ, ఎర్రగడ్డ యూత్ సభ్యులు రాకేష్ నవీన్, శివ కుమార్, భరత్ చంద్ర, అనీల్, స్వామి, విష్ణు, నవీన్, నరేష్, జగదీష్, విష్ణు, రమేష్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన వారందరికీ

# సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- అర్హులకే దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి పథకాలు వర్తింపజేయాలి
- అర్హులైన వారికి దక్కని సంక్షేమ పథకాలు
- బిఆర్ఎస్ నాయకులకే పరిమితమైన దళిత బంధు, బీసీ బందు, గృహ లక్ష్మీ పథకాలు
- పథకాలలో ఎమ్మెల్యే, నాయకులు చెప్పిన వారికే అమలు
- అధికారుల పాత్ర శూన్యం
- పథకాలలో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోకూడదు అన్న హైకోర్టు
- అయినా వారు చెప్పిన వారికే పథకాలు అమలు చేస్తున్న అధికారులు
- అర్హులైన వారందరికీ పథకాల అమలు చేయకుంటే ఎమ్మెల్యే క్యాంప్ అఫీస్ ముట్టడిస్తాం
- బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని



నకిరేకల్ ప్రతినిధి,సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): నకిరేకల్ ని యోజకవర్గ పరిధిలో అర్హులకు దళిత బంధు పథకాన్ని మరియు బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలు అర్హులైన వారందరికీ అమలు చేయాలనీబీఎస్పీ నకిరేకల్ నియో జకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శి ని అన్నారు. అర్హులైన వారందరికీ దళిత బంధు పథకంలో అన్ని వి ధాల అర్హత ఉన్న వారికి ఇవ్వకు ండా అధికార పార్టీకి చెందిన వారికే దళిత బంధు పథకాన్ని పెద్ద ఎత్తున కమిషన్లు మాట్లాడు కుని వారు చెప్పిన వారి కి దళిత బంధు స్కీమును ఇవ్వడం జరు గుతు ంది. అలాఅధికారపార్టీ వారి స్వార్థం కోసం అర్హు లైన వారికి దళిత బంధును రాకు ండా చేస్తున్నారు అంటే తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలన్నీ వారి కోసమే నా అర్హులైన వారి కోసం కాదా ?అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు గృహలక్ష్మి పథకాలలోనూ అధికార పార్టీకి చెందిన నాయకులదే హవా కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలు సామాన్యులకు కాదా? అధికార పార్టీ ఎమ్మెల్యే మరియు వారి అనుచరుల కేనా? ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకొని దళిత బంధు, గృహలక్ష్మి,బిసి బంధులో అన్ని అర్హతలు ఉన్నవారికి ఎటువంటి కమిషన్లు రాజకీయ నాయకుల జోక్యం అవసరం లేకుండా అర్హులైన ప్రతివారికి పథకాలన్నీ అమలు చేయాలి. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలతో లబ్దిదారుల ఎంపికలో అధికారుల పాత్ర శూన్యం అని మండిపడ్డారు. అర్హులైన వారికి దళిత బంధు,బీసీ బందు, గృహలక్ష్మి పథకాలను అమలు చేయకుంటే బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

### తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టి.జె.యూ)

# గుండాల మండల నూతన కమిటి ఎన్నిక



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గుండాల మండల నూతన కమిటీ ఎన్నిక సోమవారం స్థానిక హైమావతి ఫంక్షన్ హాల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబామరియు జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మగాని రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సూరారపు నరేష్ ఉపాధ్యక్షులు పొన్నగాని యాదగిరి, ప్రధాన కార్యదర్శి సుదగాని హరికృష్ణ గౌడ్, మరియు సహాయ కార్యదర్శి పసునురు సోమనారాయణ, కోశాధికారి గా ఉప్పుల దశరథ, కార్యవర్గ సభ్యులు యం.రాజశేఖర్ రెడ్డి, బొట్ల సునిల్, గోలుకొండరవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండలఅధ్యక్షులు సూరారపు నరేష్ మాట్లాడుతూ టీజేయుసంఘం అభివృద్ధికి కోసంకృషి చేస్తానని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాటంచేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు శానూర్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు మరియు మండల జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీకి జిల్లా అధ్యక్షులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలుతెలిపారు. ఎన్నికైన మండల కమిటీ జిల్లాఅధ్యక్షులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

### అంగన్వాడిలా దీక్షలోనే


# వినాయక చవితి వేడుకలు

**- తమ న్యాయపరమైన హక్కులను ప్రభుత్వం అమలు చేయాలని వినాయకునికి వినతి పత్రం అందుచేత**

రాజాపేట,సెప్టెంబర్18(తీన్మార్ న్యూస్):అంగన్వాడి ఉద్యోగస్తుల 8వరోజుదీక్ష లో భాగంగా మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద అం గన్వాడీ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న ఆధ్వర్యంలో దీక్ష వద్దనే అంగన్వాడి ఉద్యోగస్తులు వినాయక చవితి పండగను జరుపుకున్నారు. వినాయకునికి వినతిపత్రాన్ని అందజేసి అంగన్వాడీ టీచర్స్ డిమాండ్స్ గురించి వినాయకునికి విన్నవించుకొని తమ కోరికలను ప్రభుత్వం తీర్చాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.



# పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



దామరచర్ల, సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): మందకృష్ణ మాది ఆదేశాల మేరకు ఈరోజు నుండి 22వ తేదీ వరకు జరుగు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని ప్రధాన డిమాండ్ తో నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం దామారచర్ల మండల కేంద్రంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సందాల శంభయ్య మాదిగ నాయకత్వంలో రిలే నిరాహర దీక్ష లో భాగంగా మాట్లాడుతూ ఈరోజు నుండి జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇతర ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా అఖిలపక్ష బృందంతో ఢిల్లీకి వెళ్లి ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో పెట్టే విధంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు కోటసంజయ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కోట చంద్ర బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దైద చంటి మాదిగ, సందాల విజయ్ మాదిగ, సందాల బుజ్జిబాబు, కొత్తపల్లి పౌల్ మాదిగ, మీసాలు మరియదాసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### విజయ బేరి సభను

# విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి**



భువనగిరి రూరల్, సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్):నిన్న హైదరాబాద్ శివారులోని మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో నిర్వహించిన చారిత్రాత్మక కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మండల కాంగ్రెస్ నాయకులకు, జిల్లా నాయకులకు, గ్రామ శాఖ అధ్యక్షులకు, సర్పంచ్లకు, ఎంపిటిసి లకు, యువజన కాంగ్రెస్ బిసి సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, ఎన్ఎస్యుఐ, మహిళా కాంగ్రెస్ కమిటీలకు ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ

**- గడపగడపకు వెళ్లి వివరిస్తున్న మర్రి నిరంజన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తుక్కుగూడ విజయభేరి భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను సోమవారం రోజు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్లలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి గడపగడపకు వెళ్లి ప్రజలకు మహిళలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు మహాలక్ష్మి,మహిళలకు ప్రతి నెల రూ. 2,500, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు రూ. 12,000, వరి పంటకు రూ. 500 బోనస్, గృహ జ్యోతి, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు,ఇల్లు లేని వారికి ఇంటి స్థలం రూ. 5 లక్షలు,ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం,యువ వికాసం, విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్, చేయూత రూ. 4,000 నెలవారీ పింఛను, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా మొదలయినటువంటి పథకాలను గడపగడపకు వెళ్లి మర్రి నిరంజన్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోనే కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీలను మొదటగా ప్రజల్లోకి తీసుకెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గ్రామగ్రామానికి గడపగడపకువెళ్లి ప్రజలను చైతన్య పరుస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్క రాష్ట్రమైన కర్ణాటకలో అమలుచేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత హామీలకు మోసపోవద్దని కోరారు. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకిరావడం ఖాయమన్నారు. ఈయొక్క కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు గౌని బాలరాజు గౌడ్ ,ఆదిభట్లటౌన్ అధ్యక్షులు పల్లె రజనీకాంత్ గౌడ్,ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్ నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు,పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, సతీష్ గౌడ్, గజ్జల బాబు,బీరప్ప,శ్రీశైలం,కొమురయ్య, కాంగ్రెస్‌పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు,పెద్దలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### స్వగ్రామ గణనాథుడి పూజలో పాల్గొన్న

# నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల





చిట్యాల, సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): వినాయక చవితి సందర్భంగా మండలంలోని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి స్వగ్రామం అయిన ఉరుమడలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడుకి నల్గొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల జెడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, స్థానిక సర్పంచి కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ పెద్దబోయిన సత్యం యాదవ్, ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజ్ గౌడ్, కుంభం నరసింహ,పాకాలనరసింహ,ఆవుల నరసింహ, దోటి భిక్షం, సుంకరపో యిన పెద్ద నరసింహ, సాగర్ల వెంకన్న, ఆమనగంటి సైదులు, ఆడెపు బిక్షం,మర్రి యాదగిరి,పంతంగి నరేష్,ఉయ్యాల లింగస్వామి,ఉయ్యాల భాస్కర్ గౌడ్, బాలగోని లింగయ్య, వేముల భిక్షం, సుంకర బోయిన చిన్న నరసింహ, గ్రామ ప్రజలు,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శివలీలకు ప్రతిష్టాత్మక నంది పురస్కారం

**- వరంగల్ లో ప్రదానం చేసిన కన్నతల్లి ఫౌండేషన్ నిర్వాహకులు**



మిర్యాలగూడ, సెప్టెంబర్ 18(తీన్మార్ న్యూస్): నల్లగొండ జిల్లాలో కనగల్లు మండలంలోని కనగల్లు గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ) కంబాల శివలీల నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను సొంతం చేసుకుంటున్నాయి. సేవా రంగంలో ఇప్పటికే డజను కు పైగా అవార్డులను, పురస్కారాలను పొందిన ఆమెకు తాజాగా ప్రతిష్టాత్మక కాకతీయ నంది పురస్కారం వరించింది. వరంగల్ నగరంలోని 40వ డివిజన్ ఉర్సు ప్రాంతంలోని లవ్ లీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండమీది రాజన్, ఇతర అతిథుల చేతుల మీదుగా కంబాల శివలీల కాకతీయ నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సంధ్భంగా ఆమె నిర్వర్తించిన అనేక సేవా కార్యక్రమాల గురించి కొండమీది రాజన్ మాట్లాడారు. జనయేత్రీ ఫౌండేషన్ లో కీలక సభ్యురాలు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్‌గా వ్యహరిస్తున్న కంబాల శివలీల కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలో 15 ప్రభుత్వ పాఠ శాలల్లో చదువుకుంటున్న పదో తరగతివిద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సొదరసోదరీమణులకు కిట్లను పంపిణీ చేశారు. ఎర్రటిమండుటెండల్లో బాటసారుల దాహార్తిని తీర్చేం దుకు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. చలివేంద్రాల్లో మజ్జిగపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాల నిర్వహించి అభాగ్యులను అక్కున చేర్చుకొని ఆదరించారు. రక్తదానం శిబిరాలను నిర్వహించి ఆపదలోఉన్న అనేక మంది పాలిట ప్రాణదాత అయ్యారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను డాక్టర్ అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్,పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సామాజిక సేవా రత్న, పుడమి రత్న, మహాత్మా జ్యోతి పూలే, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు, జగ్జీవన్ రామ్ అవార్డు, ఉత్తమ ఆర్ఎంపీ అవార్డు, ఉత్తమ ఆర్ఎంపీ అవార్డు వంటి పురస్కారాలతో సత్కరించాయనిఅన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని కొండమీది రాజన్ ఆకాంక్షించారు.

# ఆదిత్య కు కొత్త తిప్పలు?

హైదరాబాద్,: ఆదిత్య కన్ స్ట్రక్షన్ పేరుతో తోట చంద్రశేఖర్ కుటుంబం అందినకాడికి దొచుకుంటోందనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫోకస్ పెట్టిన ఆధారాలతో సహా మూడు కథనాలు ఇచ్చింది. హాఫీజ్ పేట్ లో మళ్లీ అమ్మితే రిజిస్ట్రేషన్ కావని బట్టబయలు చేసింది. టైటిల్ గ్యారెంటీ విషయంలో బాధితుల్లో కన్ఫ్యూజన్ నెలకొంది. షేక్ పేట్ లోని ఎఫ్, జీ, హెచ్ బ్లాక్ పనులు ఆగస్టు కల్లా ఇస్తామని హామీ ఇచ్చి.. వారం రోజుల క్రితమే పనులు మొదలు పెడుతామని చెప్పినా.. ఇప్పటికీ అనుకున్న స్థాయిలో పనులు జరగడం లేదు. అత్యధికంగా బాధితులు ఉన్న హెచ్ బ్లాక్ వైపు చూడటం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడలా ఉంది పరిస్థితి. దీంతో ఆదిత్య వారి మాటలపై నమ్మకం పోతోందని బాధితులు ఆరోపిస్తున్నారు. పేరు కోసం నీళ్లలా డబ్బులు ఖర్చు చేయడంతో ఇప్పుడు భారంగా మారిందని.. తమకు శాపం అయిందని అనుకుంటున్నారు. పైగా, థర్డ్ పార్టీలకు డబ్బులు సమకూర్చడంలో విఫలం అవుతున్నారని బాధితుల్లో చర్చ జరుగుతోంది.ఆదిత్య కన్ స్ట్రక్షన్ పై జీహెచ్ఎంసీ దర్యాప్తు మొదలు పెట్టింది. హాఫీజ్ పేట్ లో మూడేళ్ల క్రితం పూర్తి చేయాల్సిన నిర్మాణం ఎందుకు ఆగిపోయింది? ఫ్లాట్ ఓనర్స్ వద్ద నుంచి వసూలు చేసిన డబ్బులు ఏం చేశారు? కాలం చెల్లిన పర్మిషన్ కాపీతో ఎలాంటి మోసాలు చేస్తున్నారో విచారణ చేయనున్నారు. రిజిస్ట్రేషన్ కాని ఫ్లాట్స్ ని ఎలా అమ్ముతున్నారో సమాచారం రాబట్టనున్నారు. రెరా యాక్ట్ తమకు వర్తించదంటూ తప్పించుకుంటున్న ఆదిత్య.. కస్టమర్స్ విషయంలో అనుసరిస్తున్న విధానాలపై నిజానిజాలు తేల్చేందుకు ఓ మహిళా డిప్యూటీ కమిషనర్ కి బాధ్యతలు అప్పగించినట్లు ఉన్నతాధికారుల ద్వారా తెలుస్తోం ది.నిండా మునిగిన వారికి చలి తెలియదన్నట్లు ఆదిత్య తోట చంద్రశేఖర్ పరిస్థితి అలానే కనిపిస్తోంది.